RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్   సంచిక01   సంపుటి42   పేజీలు08   సోమవారం 28 జులై 2025



## ఒంటరిగానే బరిలోకి..

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల్లో పొత్తులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు క్లారిటీ ఇచ్చారు.ఎప్పటిలాగే స్థానిక ఎన్నికల్లోనూ ఒంటరిగానే బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సింగిల్ గానే పోటీచేస్తామని చెప్పారు.



## ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం


ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద వారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అనిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు



## విలీనం చేసే ప్రసక్తే లేదు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం,గత్యంతరం మా పార్టీకి లేదంటూ సీఎం రమేష్ వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు.

# చోళ చక్రవర్తి స్మారక నాణెం విడుదల




ప్రజా గొంతుక డెస్క్ చోళ సామ్రాజ్యంపైనా ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. 'చోళ సామ్రాజ్యం భారతదేశ స్వర్ణ యుగాలలో ఒకటి అని చరిత్రకారులు నమ్ముతారు. చరిత్రకారులు ప్రజాస్వామ్యం పేరుతో బ్రిటన్ మాగ్నా కార్టా గురించి మాట్లాడుతారు. కానీ చాలా శతాబ్దాల క్రితం చోళ సామ్రాజ్యంలో ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా ఎన్నికలు జరిగాయి. ఇతర ప్రదేశాలను జయించిన తర్వాత బంగారం, వెండి లేదా పశువులను తీసుకువచ్చే అనేక మంది రాజుల గురించి మనం విన్నాం' అని వ్యాఖ్యానించారు. చోళ రాజులు శ్రీలంక, మాల్దీవులు ఆగ్నేయాసియాతో దౌత్య సంబంధాలను పెంపొందించుకున్నారని గుర్తు చేశారు.ప్రధాని మోడీ తమిళనాడులో చారిత్రాత్మక చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ 1 గౌరవార్థం ప్రత్యేక స్మారక నాణెం విడుదల చేశారు



## బీజేపీలోకి మళ్లీ వెళ్లను

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీలోకి తిరిగి వెళ్లటంపై మరో సారి స్పష్టత ఇచ్చారు. మళ్లీ వెనక్కు తిరిగి వెళ్లే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తాను మళ్లీ బీజేపీలో చేరుతున్నానంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు.

# సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా?

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం



రమేష్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్షాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే%ా% సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు.



## ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ పేరు పెట్టాలి

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ కవిత.పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ ఎయిర్ పోర్ట్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం28 జులై 2025

# కర్క నాగరాజు కు "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డు






కూకట్ పల్లి జులై 27 ( ప్రజా గొంతుక )హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని దస్‌పల్లా హోటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు కు ప్రతిష్టాత్మకమైన "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డుతో సత్కరించారు. తెలంగాణ నుండి గర్వించదగ్గ ప్రతినిధిగా ఆయన ఉన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్క నాగరాజుకు సామాజిక సేవా రంగంలో ఆదర్శప్రాయమైన కృషికి అనెలిప్ గ్రూప్ ఈ విశిష్ట గుర్తింపును ప్రదానం చేసింది. ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, మీడియా సిబ్బంది సమక్షంలో అనెలిప్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, సిద్ధన్న కోలా, శివకుమార్, స్వామి, మహారాజ్ ప్రఖ్యాత విద్యావేత్త మల్లా రామునాయుడు చేతుల మీదుగా కర్క నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు.భారతదేశం అంతటా వివిధ నగరాల నుండి వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది అత్యుత్తమ వ్యక్తులలో కర్క నాగరాజు ఎంపికయ్యారు. ఈ గౌరవం సామాజిక సంక్షేమం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయన అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ ఈ గుర్తింపు వచ్చినందుకు నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమానమైన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటానని తన నిబద్ధతను పునరుద్ఘాటించారు.ఈ అవార్డు కేవలం వ్యక్తిగత విజయం కాదు నాతో పాటు ఈ ప్రయాణంలో నడిచిన చాలా మంది వ్యక్తుల ప్రతిబింబం - నా సహోద్యోగులు, మార్గదర్శకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ప్రతి ఒక్కరూ నా అభివృద్ధికి తమదైన రీతిలో దోహదపడ్డారని, నేను నేర్చుకోవడానికి సేవ చేయడానికి లభించిన ప్రతి అవకాశానికి నేను కృతజ్ఞుడనన్నారు.కష్టపడటం, నిజాయితీ ఒకరి విలువలకు కట్టుబడి ఉండటం విజయాన్ని నిజంగా నిర్వచించేవని నేను ఎల్లప్పుడూ నమ్ముతానని, ఈ క్షణం పట్టుదల ఎప్పుడూ గుర్తించబడదని, నాకు గుర్తు చేస్తుందని,ఇది నన్ను మంచి కోసం ప్రయత్నిస్తూనే ఉండటానికి ప్రేరేపిస్తుందన్నారు.ఈ గౌరవానికి మరోసారి మీ అందరికీ ధన్యవాదాలు. నేను దీనిని చాలా గౌరవంగా కృతజ్ఞతతో నిండిన హృదయంతో అంగీకరిస్తున్నానన్నారు.

# శ్రీకృష్ణ కాలనీలో అభివృద్ధి పనులకు ఊపు

### బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లో యూజీడీ పనులు శరవేగంగా

### 90% పూర్తయిన డ్రైనేజీ పనులు %-% మిగిలిన పనులు త్వరలోనే పూర్తి : బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్





షాద్‌నగర్, జూలై 27 (ప్రజా ప్రతినిధి):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీకృష్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహకారం, అధికారుల సమన్వయం కలగడంతో పనులు విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాలనీవాసుల ఆశయాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ సందర్భంగా స్థానికులు సూర్ణగంటి అర్జున్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అభివృద్ధి పట్ల ఆయన తీసుకుంటున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గాంధీ, శేఖర్ యాదవ్, రాఘవేందర్, రమేష్ బాబు, రవికాంత్ రెడ్డి, నగేష్, సందీప్ రెడ్డి, భాస్కర్ నాయక్, చెన్నయ్య, కేదార్నాథ్, కాటారం రాజు, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీశైలం, ప్రసాద్, రమణ, రాజేష్, నవీన్, భాస్కరరావు, రజనీకాంత్, రాజ్ కుమార్, సతీష్, పర్వతాలు, సునీత, మేనక గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్లూరి హనుమంతరావు.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 27 తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం,ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు. గత ఐదారు సంవత్సరాలుగా హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తె మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# బీజేపీ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం రాజ్యా తండా బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వీర బద్రు జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్ ఆధ్వర్యంలో లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.




# కేటీఆర్ కి స్వాగతం పలికిన పెద్ది దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట పరకాల, భూపాలపెల్లి పర్యటనకు విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి గుడెప్పాడ్ దగ్గర స్వాగతం పలికిన పెద్ది దంపతులు మరియు నర్సంపేట నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

### పలుగు మీది నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద

# పడకేసిన పారిశుధ్యం



ప్రజా గొంతుక//హత్నూర జులై27//హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో గల శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద సరైన సౌకర్యాలు కల్పించడం లేదని స్థానికులు,పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.భాగ్యనగరానికి అతిచెరువలో ఉండడం వల్ల ప్రతి నిత్యం భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు.అంతే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు స్థానికులు భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నటారు. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాల లో భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని,వాటర్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకుండా రెండు సంవత్సరాలకు ఒక్కసారి కూడా శుభ్రం చేయడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు అనారోగ్యాలకు గురవుతారని స్థానికులు వాపోతున్నారు.దర్శనానికి వచ్చిన మహిళా భక్తులకు మరుగు దొడ్లు లేనందువల్ల ఇబ్బందులకుగురవుతున్నారని వచ్చిన భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం సి సి రొడ్డులు,షెడ్లు,మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారు ప్రభుత్వాలు మారుతున్న తరుణంలో ఆలయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరం. ఇంతకు శ్రీ పలుగు మీది పోచమ్మ తల్లి ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఉంద. లేదా. అనే వ్యవహారా శైలిలో నడుస్తున్నది..ఆలయ ప్రాంగణం లో ప్రతి దానికి టికెట్ పెట్టి డబ్బులు దండుకుంటున్నారని ఎండోమెంట్ అధికారులపై భక్తులు మండిపడుతున్నారు.ఆలయ ప్రాంగణం లో ఎక్కడి కక్కడ దుర్గంధం వాసనలు వెదజల్లు తూ ఉంటే భక్తులు ఉండలేని పరిస్థితిగా నెలకుంది.ఇప్పటికైనా ఆలయ సిబ్బంది ,ఎండోమెంట్ అధికారులు భక్తులకు ఇబ్బంది వాటర్ ట్యాంకుల వద్ద ఉన్న మురికి నీటిని తొలగించి పాలయ ప్రాంగణంలో పరిశుభ్రతగా ఉంచాలని భక్తులు కోరుతున్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నూతన వధూవరులను ఆశీర్వదించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి రేకంపల్లి గ్రామానికి చెందిన పొన్నం రాంబాబు కూతురు జీడికల్ గ్రామానికి చెందిన దండు రమేష్ గారికుమారుడు హారిక -హర్షిత్ వివాహ వేడుకలు గిర్ని బావికనిష్క ఫంక్షన్ హాల్లినందు జరిగినదిఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావుక్లస్టర్ ఇంచార్జ్ మట్టరాజు చలపర్తిగ్రామ అధ్యక్షులు నల్ల యాదవరెడ్డిమండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ మేడిది రాజు తిరుమలేష్ స్వామిబిక్షపతి తదితరులు పాల్గొన్నారు



## పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్

ప్రజాగొంతుక/ కేసముద్రం/ జూలై /27కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య పాల్వాయి సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నారు కార్యక్రమంలో వారితోపాటు ఎర్రం శెట్టి అశోక్,మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి,గుడ్ల శ్రీనివాస్,పుల్ల కరుణాకర్,శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓబీసీ పోస్టర్ల ఆవిష్కరించిన: ఎంపీ రవిచంద్ర

ప్రజాగొంతుక/ హైదరాబాద్ /జూలై/ 27బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పల వెంకటరమణ, హైకోర్టు సీరియస్ న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు,మున్నూరుకాపు ప్రముఖుడు జైపాల్ రెడ్డి తదితరులతో కలిసి పోస్టర్లు , కరపత్రాలను ఆవిష్కరించారు.బీసీ రిజర్వేషన్స్ ఆరాధ్యుడు "బీపీ మండల్ డే"సందర్భంగా జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఆగస్ట్ 7వతేదీన గోవాలోని సాంటక్రూజ్ వద్ద ఉన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది."ఛలో గోవా" పేరుతో నిర్వహిస్తున్న ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు.పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా "జై బీసీ జైజై బీసీ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీసీ ఐక్యత వర్ధిల్లాలి","సాధిద్దాం సాధిద్దాం రాజ్యాధికారం సాధిద్దాం"అంటూ నినదించారు.

# బీసీల హక్కుల కోసం బీసీ సేన దూసుకెళ్తోంది!

### బైరంపల్లిలో గ్రామ కమిటీ ఏర్పాటుతో ఊపు %-% నూతన నేతలకు జోష్



షాద్ నగర్., జూలై 27 ప్రజా గొంతుక న్యూస్:బీసీ సామాజిక వర్గానికి రాజకీయ, సామాజిక న్యాయం సాధించేందుకు బీసీ సేన గ్రామ స్థాయిలో పటిష్టంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో కొందుర్గు మండలంలోని బైరంపల్లి గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఏర్పాటైనది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐలాపురం రమేష్, ఉపాధ్యక్షులు గౌరి శంకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రశేఖర అప్ప పాల్గొన్నారు. ఆయన నూతనంగా ఎన్నికైన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర అప్ప మాట్లాడుతూ, "బీసీలకు ప్రభుత్వాల్లో తగిన ప్రాతినిధ్యం రావాలి. రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుంది. గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటుతో ఉద్యమానికి బలం చేకూరుతుంది" అన్నారు. నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి గ్రామ అధ్యక్షుడు: కుంటోళ్ల యాదయ్య,ఉపాధ్యక్షులు: నాగులపల్లి నర్సింలు,ప్రధాన కార్యదర్శి: బోడ మల్లేష్,కార్యదర్శి: కావలి యాదయ్యకోశాధికారి: కేశగూడెం ఆంజనేయులు,బీసీ సేన యువజన సంఘం నాయకత్వం ఇలా ఏర్పడింది:యువజన అధ్యక్షుడు: కంటె మల్లేష్,ఉపాధ్యక్షుడు: ఫిరంగి భూపాల్,ప్రధాన కార్యదర్శి: మంగలి ప్రవీణ్కోశాధికారి: కేశగూడెం చంద్రశేఖర్ కొత్తగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, బీసీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషిచేస్తామని, బీసీల సామాజిక చైతన్యం కోసం కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, షాద్నగర్ టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, ఫరూఖ్నగర్ మండల అధ్యక్షుడు రవి, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో,పాల్గొన్నారు.గ్రామస్థాయినుంచి రాష్ట్ర స్థాయికి బీసీ సేన ఉద్యమం వేగంగా సాగుతుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# టీజేఏ రాష్ట్రబాడీ సమావేశానికి హాజరైన సూర్యాపేట జిల్లా కమిటీ




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ఖమ్మం జిల్లా టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో టి జే ఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. టీజేఏ యూనియన్ సూర్యపేట జిల్లాలో బలంగా పనిచేస్తుందని హుజూర్నగర్ కోదాడ సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గాలలో కమిటీలను వేయాలని టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు ఆదేశించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా నూతన కమిటీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసుదేవ రావు ,సూర్యపేట జిల్లా తరఫున కొత్తపల్లిమధు, కొల్లోజు నాగేంద్ర చారి, భీమపంగు వెంకటేశ్వర్లు, గోరంట్ల శ్రీనివాస్, కొమ్ము మహేష్, పెందుర్తి సతీష్, బయ్యారపు రవీంద్ర, షేక్ నాగుల్ మీరా, మక్బూల్ పాషా, తదితరులు పాల్గొన్నారు





# తల్లికి నివాళిగా 2,000 మందికి అన్నదానం



శంషాబాద్, జూలై 27 (ప్రజా గొంతుక):తల్లి అనుబంధాన్ని, మాతృభక్తిని చాటే విధంగా... అన్నెపు ప్రభు శాశ్వత గుర్తుగా అన్నదానం రూపంలో తల్లి సేవల్ని స్మరించుకున్నారు. తన తల్లి నీలమ్మ 9వ వర్ధంతిని పురస్కరించుకొని, ప్రభు ఈ నెల 27వ తేదీన శంషాబాద్ మండలంలోని ఒక ఆడిటోరియంలో అట్టహాసంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండువేల మంది పేదలకు స్వచ్ఛమైన భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు, స్వయంగా అన్నదానానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడిన ఆయన,ఈ కాలంలో వృద్ధాశ్రమాలే పెద్దయ్యే రోజుల్లో, తల్లి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం వేల మందికి అన్నదానం చేసే ప్రభు వంటి కొడుకులు అరుదు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి వెలకట్టలేని ఆదర్శంగా నిలుస్తారు" అన్నారు.అన్నెపు ప్రభు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతూనే, సామాజిక సేవల్లోనూ ఎంతో చురుకుగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి నందిగామ, గడ్డం జంగయ్య, ఎస్. మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, అన్నెపు ప్రభు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఎల్. అరుణ్, శ్రీనివాస్ చారి, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్, దేవులపల్లి ఉదయ్ రాజ్, కావాలి మల్లేష్, శ్రీను నాయక్, పతేంగే ప్రశాంత్, సతీష్ తదితరులు శ్రమించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం28 జులై 2025

## డబుల్ బెడ్ రూమ్ హాల్ నందు యోగ శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగల యాదగిరి



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళయాదగిరిమాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కొన్ని సందర్భాల్లో డబ్బులు ఉన్నా ఆరోగ్యం సహకరించనప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు యోగ చేయడం వలన మానసిక ప్రశాంతతకు ఉల్లాసానికి చాలా దోహదపడుతుంది అని అన్నారు, యోగ చేసుకోవడానికి ఉపయోగపడే మ్యాట్లను ఉచితంగా ఇస్తానని చెప్పారు. మరియు 13వ డివిజన్ లో ఉన్న మిగతా కాలనీల ప్రజలందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.యోగ గురువు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు యోగ తరగతులు జరుగుతాయి కావున చిన్న పెద్ద పురుషులకు మహిళలకు యోగ చేయడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ గతంలో కూడా రెండు దివ్యాంగుల జంటలకు పెళ్లి చేయడానికి గణేష్ మండపాన్ని ఇచ్చినందుకు, ఇప్పుడు యోగ చేసుకోవడానికి అవకాశం ఇచ్చినందుకు దానగళ్ళ యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కాలనీ ఉపాధ్యక్షులకు ముఖ్యంగా యూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ అధ్యక్షులు గోపు రాములు, కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ, డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్, గౌరవాధ్యక్షులు అన్నందాసు బిక్షపతి, కోశాధికారి కిలారి అశోక్, మహిళ యోగ మాస్టర్ ఎదుల రేణుక, రాజీవ్ నగర్ కాలనీ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, డబుల్ బెడ్ రూమ్ ముఖ్య సలహాదారులు రాజగోపాల్ సత్యనారాయణ, శ్రీరాములు, బ్లాక్ ఇంచార్జ్ సంతోష్ కుమార్, వెంకటేష్, అజిత్ భాయ్, నాగేంద్ర, డబుల్ బెడ్ రూమ్ మహిళలు మంగమ్మ, బాలమణి, ఉప్పలమ్మ, రమణమ్మ, గాయత్రి, కోకిలరాణి, భాగ్య, సునీత, మాలతి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధం రెడ్డి గృహప్రవేశానికి హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 27 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, చెన్నాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి యుద్ధం రెడ్డి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి. యుద్ధం రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ ఉద్యమకారులను ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలని మంత్రి కోమటిరెడ్డి కలిసిన దళిత జన సమితి వ్యవస్థాపకులు బొజ్జ యాదగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాధ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమకారులు కోకొల్లలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అనేక ప్రజా ఉద్యమాలు చేసి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, సొంత గోడు లేకుండా అద్దె ఇళ్లలో నివసిస్తూ, ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వారిని గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం చేసి, వారి కలను సహకారం చేయాలనీ తెలియజేస్తూ, వారికి మెమోరండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్, రాష్ట్ర కార్యదర్శి భావండ్లపల్లి గంగాధర్, రాష్ట్ర బీసీ సంఘ నాయకులు ఎదునూరి సంపత్, ఉప్పల్ కాంసెన్సీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, కుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన అధ్యక్షులు గా కృష్ణకాంత్, ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్ గౌడ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ( ఈస్ట్ )నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ ఏర్పాటు కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా అధ్యక్షుడిగా కృష్ణకాంత్ ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్ గౌడ్ కోశాధికారిగా యాకుబ్ రెడ్డి సంయుక్త కార్యదర్శులుగ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కోటేశ్వరరావు, మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్ష పదవి కోసం జహంగీర్, స్వామి నాయక్ ఇద్దరు పోటీ పడక ఆదివారం ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో స్వామి నాయక్ 82 వరకు జహంగీర్ కు 15 ఓట్లు వచ్చాయని స్వామి నాయక్ 67 ఓట్ల తేడాతో గెలుపొందారని ఎన్నికల అధికారులు తెలిపారు. నూతన కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా కాలనీవాసులు నూతన ప్రతినిధులను సన్మానించారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగానర్రా రాజు



ప్రజా గొంతుక న్యూస్ /శాయంపేట జులై 27 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గోవిందపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నర్ర రాజు ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. గతంలో గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన దాసి శ్రవణ్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులు కావడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి కి హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ గండ్రజ్యోతి కి, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకన్న, నాయకులు గజ్జెల రాజు, ఆకుల లక్ష్మణ్, అమ్మ అశోక్, కొమ్ముల శివ, ఆకుతోట రవి, చింత నిప్పుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి టీయుజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి జులై 27 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగీశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన. సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ప్రపులూ.రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ నేటి వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు అన్నారు వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ బట్టు రామచంద్రయ్య.ఓయు విద్యార్థి నాయకుడు కంచర్ల బద్రి మంచాల వెంకటస్వామి. ఎర్ర జాన్సన్ జహంగీర్ కొండాపురం శ్రీను పొట్ట కిరణ్ బాకారం లావణ్య కొత్త రామచందర్ . కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి. తెలంగాణ కొమురయ్య మోహన్ రెడ్డి ముస్తఫా వలమల్ల పెంటయ్య వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు




## బాలుడి ప్రాణాలను కాపాడిన నల్గొండ టూ టౌన్ పోలీసులు జిల్లావ్యాప్తంగాఅభినందనలు వెల్లువ

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 27 తల్లిద్వారా నిర్లక్ష్యంగా వదిలివేయబడిన రెండు సంవత్సరాల బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించిన నల్గొండ టూ టౌన్ పోలీసులు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. బస్టాండ్‌లో ఏడుస్తూ ఒంటరిగా ఉన్న చిన్నారిని గుర్తించిన ఆర్టీసీ సిబ్బంది తక్షణమే పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఈ సమాచారాన్ని స్వీకరించిన వెంటనే టూ టౌన్ ఎస్ఐ సైదులు, ఘటనా స్థలానికి చేరుకుని తగిన ఆధారాలతో విచారణ ప్రారంభించారు.సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి బాలుడిని బస్టాండ్‌లో వదిలి తల్లి ఒక అన్య వ్యక్తితో బైక్ పై వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే తల్లిదండ్రులను గుర్తించి పిలిపించగా, వారితో సుదీర్ఘ కౌన్సిలింగ్ నిర్వహించి, చట్టబద్ధంగా బాలుడిని తిరిగి అప్పగించారు.ఈ ఘటనపై నల్గొండ జిల్లా పోలీసులు, ప్రజలు,శిశు సంక్షేమ సంస్థలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి.టూ టౌన్ పోలీసుల స్పందన వలన ఒక బాలుడి భవిష్యత్తు కాపాడబడ్డదని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి.శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించి వారికి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు.సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# నూతన భవనాన్నిగ్రీన్ హిల్స్ కాలనీకి కేటాయిస్తూ పనులు ప్రారంభించిననెమలి అనిల్ కుమార్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో సంక్షేమ సంఘం నూతన భవనానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి నగరాల అభివృద్ధి అని కాలనీల అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అని అన్నారు.ఈ సందర్బంగా గ్రీనీల్స్ కాలనీవాసులు మాట్లాడుతూ తమ సాధకబాధలు వ్యక్తం చేయడానికితమ సంక్షేమం కోసం సమస్యలను వివరించుకునేందుకు సమావేశ భవనాన్ని నిర్మిస్తున్నందుకు కృషి చేసినందుకుగాను గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి ,సంయుక్త కార్యదర్శి నెమలి సురేష్ , శేఖర్ ,వెంకట్ రెడ్డి ,హనుమంత్ ,శ్రీనివాస్ ,మాధవ్ ,అనిల్ ,హరి ,సంపత్ పాల్గొన్నారు.



# పీర్జాదిగూడ కాలనీలో మోడర్న్ డైరీ పార్లర్ ప్రారంభించిన తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని %దీూచీూ% కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మోడర్న్ డైరీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లర్ యజమాని సుధాకర్ ఆహ్వానం మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై పార్లర్‌ను ప్రారంభించారు. రవిమాట్లాడుతూ,పాల ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ఆరోగ్యకర సమాజానికి బలాన్ని ఇస్తుంది. ఈ డైరీ పార్లర్ లాంటి చిన్న స్థాయి వ్యాపారాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాక, ఆర్థికంగా ఆత్మనిర్భరత దిశగా ముందడుగులు వేయించగలవు,స్థానిక యువతను ప్రోత్సహిస్తూ, చిన్న వ్యాపారాల ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ కుమార్,మహేష్, మల్లేష్,తిరుమలేష్,అరుణ్, సంగ్రామ్, స్థానికులు,పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక//హత్నూర జులై27// హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు ఏల్చాల మధు సోదరి వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.ఆదివారం నాడు రామచంద్రాపురం గ్రామ శివారులోని ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగిన వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు లక్ష్మయ్య సోదరుని కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆమె వెంట మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు,మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,యువనాయకులు తుమ్మల పల్లికిషోర్,అంబటి అర్జున్,శివ శంకర్ రావు,ఏళ్ళమయ,ఇబ్రహి,శ్రీకాంత్,సురేందర్ రెడ్డి,శంకర్ పాల్గొన్నారు



# భవిష్యత్తుఅంతాఎలక్ట్రిక్ వాహనాలదే

సూర్యాపేటలో జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ప్రారంభం రూ: 39, 999లకే ఎలక్ట్రిక్ బైక్

ప్రజా గొంతుక న్యూస్, (జులై 27)సూర్యాపేట :భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఎల్ఐసి ఆఫీసు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.దీనిలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచాలన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల వల్ల ఖర్చు,ఇంధన ఆదాతో పాటు కాలుష్య నివారణకు కృషి చేసినట్లు అవుతుందన్నారు. అనంతరం జెఎస్ఆర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ ఫౌండర్ అండ్ సీఈవో పాశం జనార్ధన రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద ఎనిమిది రకాల కంపెనీలకు చెందిన 40 మోడల్స్ ఎలక్ట్రికల్ బైకులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సబ్సిడీని పొందే ఎలక్ట్రికల్ బైక్ లు కూడా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.ప్రముఖ కంపెనీలైన రివోల్ట్, బ్యాటరీ మొబిలిటీ, కైనటిక్ గ్రీన్, డైనమో,గో ఇన్, ఐ ఓమీ, ఒకయా వంటి బ్రాండెడ్ ఎలక్ట్రికల్ బైకులు తమ వద్ద లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రికల్ బైక్ ల వల్ల తక్కువ విద్యుత్ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను ఆదా చేయవచ్చున్నారు.కాలుష్య నివారణలో ఎలక్ట్రికల్ వాహనాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు.రానున్న రోజుల్లో ఎలక్ట్రికల్ వాహనాలకే ఆదరణతో పాటు డిమాండ్ ఉందన్నారు. సూర్యాపేటలో తమ యొక్క ఐదవ బ్రాంచ్ ను ప్రారంభించామని తెలిపారు.గ్యారెంటీ, వారంటీతో తాము అందించే ఎలక్ట్రికల్ బైకులను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఆదివారం నుంచి ఐదు రోజులపాటు 39,999 రూపాయల కు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాస్, నేరేడుచర్ల షోరూం ప్రొప్రైటర్ జూలకంటి జానారెడ్డి, సూపర్వైజర్ సాయికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

న్యూ రాయల్ టైర్స్ షాప్ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్,(జులై 27)సూర్యాపేట : వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన వస్తు సేవలను అందించి వారి మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందని మౌలానా అత్తర్ సాహెబ్ మజాహిరీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ రాయల్ టైర్స్ ను రఫీజ్ కలీమ్ అహ్మద్ తో ప్రారంభించి మాట్లాడారు. యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం న్యూ రాయల్ టైర్స్ నిర్వాహకులు షేక్ ఖాదీర్ బాబా, షేక్ అమీర్ బాబా మాట్లాడుతూ తాము టోలిన్స్ టైర్ల కంపెనీ డీలర్షిప్ కలిగి ఉన్నామని తెలిపారు. తమ షాపు నందు అన్ని రకాల వాహనాల టైర్లు లభిస్తాయని తెలిపారు. వారంటీ, గ్యారెంటీతో తాము అందించే సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత వాహనదారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ ఉస్మాన్,ఎండీ.జాకీర్, అబ్దుల్ బాసిత్,బాబా, ఖాసీం, అబ్దుల్లా, పైసల్, జాకీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# అత్తమ్మ జ్ఞాపకాలు సేవగా మారినపుడు

నీలమ్మ వర్ధంతి సందర్భంగా భోజన కార్యక్రమం అత్తమ్మకు నివాళిగా 2,000 మందికి అన్నదానం ఇండిగో మేనేజర్ ఎల్.ఆర్. అరుణ్ ఆధ్వర్యంలో సామాజిక సేవశంషాబాద్, జూలై 27 (మన సాక్షి గొంతుక)జ్ఞాపకాలు మాటల్లో కాదు... సేవల్లో ఉండాలి” అనే భావంతో ఇండిగో ఎయిర్‌లైన్స్ మేనేజర్ ఎల్.ఆర్. అరుణ్, తన అత్తమ్మ నీలం నీలమ్మ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శంషాబాద్‌లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సుమారు 2,000 మంది నిరాహారులకు ఆహార సదుపాయం కల్పించారు.ప్రతి ఏడాది ఈ విధంగా అత్తమ్మ జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం నిర్వహిస్తూ, పెద్దల మనసులో మిగిలే జ్ఞాపకాలను జీవంతంగా నిలుపుతున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ %-% “ఈ యాంత్రిక యుగంలో మానవత్వాన్ని గుర్తు చేసే కార్యక్రమాలే సమాజానికి స్ఫూర్తి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మనకి ఆదర్శం” అని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు నీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.ఈ సేవలు సామాజిక మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయం వ్యక్తమైంది.

ధన్యవాదాలతో,
ఎల్. అరుణ్




# శతాధిక వృద్ధురాలు బేతి సమ్మక్క అస్తమయం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఉర్సు- కరీమాబాద్ 40వ డివిజన్ ఉర్సు దర్గా ప్రాంతానికి చెందిన శతాధిక వృద్ధురాలు 103 సంవత్సరాల బేతి సమ్మక్క పరమపదించారు.ఐదుగురు కొడుకులు,ముగ్గురు బిడ్డలు 50 మంది మనవళ్ళు ముని మనవళ్లతో సంపూర్ణ జీవనాన్ని కొనసాగించిన సమ్మక్క ఇటీవలనే అనారోగ్యం పాలై ఈరోజు పరమపదించారు మంచికి మారుపేరు,సహనశీలి,మానవత్వ,పెద్దరికం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపుతో ఈ ప్రాంతంలోని అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన సమ్మక్క మరణం సందర్భంగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి,తోట సంపత్ కుమార్,పొన్నం హరినాథ్,రాజేశ్వర్ హాలో పూలదండలు వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు మరియు ఉర్సు ప్రాంత ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.



# చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (జులై 27)సూర్యాపేట:యువత ఉపాధి కోసం వ్యాపారంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ మంజీర వాటర్ ప్లాంట్ సమీపంలో శ్రీ గీత మాడ్యులర్ ఇంటీరియర్ డిజైన్ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ రమావత్ సిద్దు సైదులు ఇంటీరియర్ రంగంలో శిక్షణ తీసుకొని వారు సొంతంగా యూనిట్ ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. స్థానిక ప్రజలు చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో ఉండటం వలన అనేక వ్యాపార సంస్థలు ఇక్కడ తమ షోరూంలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, పార్టీ నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, పందిరి మల్లేష్, సత్యనారాయణ రెడ్డి, సాయి నేత, రమేష్ గద్దల శిరీష, బొజ్జ సంజయ్, సాజిద్ నిర్వాహకులు రమావత్ సైదులు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# జల్ పల్లిలో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్... వై. యాదగిరి

ప్రజా తీర్పు మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపాలిటీ లో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి, బోనాల పండుగ సందర్భంగా వై యాదగిరి మాట్లాడుతూ గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో ప్రతి



ఒక్కరూ బోనాలు సమర్పించుకోవడం జరిగింది. జలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలందరి పైన.. అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా నిండు నూరేళ్లు ఉండాలని ఆ యొక్క గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై శివకుమార్, పోతురాజు వై శ్రీనాథ్. రోహిత్ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం28 జులై 2025



## మర్రిగూడ మండల కేంద్రంలోని కొండూరు గ్రామంలో ఆవుల అక్రమ రవాణా కేసు నమోదు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మల్లెపల్లి నుంచి హైదరాబాద్ బులోరా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు పశువులను మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామం వద్ద బిజెపి కార్యకర్తలు అడ్డుకున్నారు. బిజెపి కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలియ పరచగానే  వెంటనే మర్రిగూడ పోలీసులు కొండూరు గ్రామానికి వచ్చి కేసు నమోదు చేసి ఆవులను మునుగోడు లోని సింగారం గ్రామ,గోశాలకు ఆవులను తరలించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు.

## శ్రావణమాసం చిన్న జాతర టెంకాయల వేలం పాట

పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆగస్టు 5న జరుగబోయే వేలంపాటలో ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలి. దేవాలయ కార్య నిర్వహణ అధికారి బాల నరసయ్య,చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆగస్టు 5న మంగళవారం రోజు శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చిన్న జాతర టెంకాయల వేలం పాట నిర్వహిస్తున్నామని దేవాలయ కార్య నిర్వహణ అధికారి బాల నరసయ్య,చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాంబండ పుణ్యక్షేత్రంలో నిర్వహించే శ్రవణమాసం చిన్న జాతర టెంకాయల వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా 10 వేల రూపాయలు డిపాజిట్ చేసి ఈ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## అంత్యక్రియలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రమండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన జాంగిర్ రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద రోడ్డు పక్కన గల ఓ కూలీపోయిన ఇంటిలో కుటుంబ సభ్యులతో అద్దెకు నివసిస్తున్నాడు. ఆదివారం జాంగిర్ మరణించడంతో దహన సంస్కారాలు జరిపేందుకు ఖర్చులకు చిల్లి గవ్వ లేదనే విషయం తెలుసుకున్న...అమెరికా నివాసి అనుప్ రెడ్డి స్పందించి స్థానిక ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) నిర్వాహకులు నాగిరెడ్డి రఘుపతి ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## మన్‌కీ బాత్‌ను వీక్షించిన  సిర్స బీజేపీ నాయకులు



ప్రజాగొంతుక: జులై 27 :కోటపల్లి ప్రధాని మోదీ మన్ కీ బాత్ ప్రసంగాన్ని కోటపల్లి మండలంలోని సిర్స గ్రామంలో కోటపల్లి మండల బిజెపి అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న పున్నం చంద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆదివారం వీక్షించారు. గ్రామస్తుడు పెండ్యాల బుచ్చయ్య నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసార ఏర్పాటు చేశారు. అనంతరం కోటపల్లి మండల బిజెపి అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న పున్నం చంద్ మాట్లాడుతూ, దేశ ప్రజలతో మమేకం కావాలనే లక్ష్యంతో మోదీ ఈ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు.  బీజేపి తోనే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుంది అని అన్నారు. మన్ కీ బాత్ లో ప్రధాని చెప్పాలనుకున్న విషయాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ఈనాటి  124 ఎపిసోడ్ మన్ కీ బాత్ లో విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడరని తెలిపారు. ఈ కార్యమంలో బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మాదరి బాలరాజు(ప్రిన్స్) ఎన్నిక.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు




నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన మాదరి బాలరాజు( ప్రిన్స్) ఎన్నికయ్యారు.ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో  జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బొప్పని నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఈ మేరకు మాదరి బాలరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నికైన మాదరి బాలరాజు మాట్లాడుతూ.. మండలంలో మాలల సమస్యల పరిష్కారం కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడిగా వల్కి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంటెల శంకర్,యువజన అధ్యక్షుడిగా ముడుసు పవన్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా యానక వేణు, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా గోగు నాగరాజు(టోనీ) లకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్,మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమల అనిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెయ్యల గీత,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్,మాల మహానాడు సీనియర్ నాయకులు కామల్ల రాములు,కామల్ల లింగయ్య,మొసంగి మాజీ సర్పంచ్ యనమల్ల కృష్ణ ప్రసాద్, దేవదానం,భూతం ముత్యాలు, జంగాల పురుషోత్తం,కోరే సుధాకర్,మాదరి సునీల్, చింతపల్లి సత్యనారాయణ, గండమల్ల సాగర్ మండలంలోని మాల మహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్, సాబీర్ పాషా




- 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక  ప్రజా గొంతుక న్యూస్ జూలై 27/ భద్రాద్రి కొత్తగూడెం :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ షాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానింతులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉధ్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు.1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు.2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారు మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# సీసీఎస్ పోలీసులపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలి



దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి:-సంఘీ ఎలేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంఘీ ఎలేందర్ సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చిన ఒక దారుణ సంఘటనపై మట్టేవాడ సీసీఎస్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు.బాధితుడు ఈసం ప్రభాకర్ ఆదివాసీ సముదాయానికి చెందినవాడు.మమునూరు లోని ఓ దేవాలయంలో గత నెల 29న జరిగిన చోరీ ఘటనను ఆధారంగా చేసుకొని,వరంగల్ సీసీఎస్ పోలీసులు అతన్ని విచారణ పేరిట రెండురోజులుగా కస్టడీలో పెట్టి,మానవత్వాన్ని లఘించేట్టుగా తీవ్రంగా హింసించి,పట్టాలతో కొట్టి నేరం ఒప్పించినట్లు బాధితుడి భార్య ఈసం స్వరూప తెలియజేసారు.ఈ అమానవీయ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఒక నిరపరాధ ఆదివాసీ పౌరుడిని నిర్దాక్షిణ్యంగా కొట్టి,నేరం ఒప్పించే ప్రయత్నం చేయడం పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచుతోంది.ఇది కేవలం న్యాయ ఉల్లంఘన మాత్రమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన కూడా.అటువంటి బాధ్యతా రహిత చర్యలపై నిజమైన న్యాయం జరగాలి.అందుకే మేము డిమాండ్ చేస్తున్నాయిసీసీఎస్ పోలీసులపై సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని,బాధితుడికి న్యాయం చేయాలని,అతని కుటుంబాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేయడమైనది.

సోమవారం28
జులై 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## యంసిపిఐ(యు)వరంగల్ నగర కార్యదర్శిగా మాలోతు సాగర్,సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్

-నగర సమగ్ర అభివృద్ధినీ గాలికి వదిలేసినా ప్రభుత్వాలు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): యంసిపిఐ(యు) వరంగల్ నగర ప్లీనం తేదీ 26/7/2025న కరిమాబాద్ లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మరియు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పార్టీ వరంగల్ నగర నూతన కమిటీ 25మందితో ఏర్పడినట్లు నూతన కార్యదర్శిగా మాలోతు సాగర్,సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్ నగర కార్యదర్శి వర్గ సభ్యులుగా నర్ర ప్రతాప్ ముక్కెర రామస్వామి ఎగ్గేని మల్లికార్జున్ ఐతం నగేష్ మాలోతు ప్రత్యుష నగర కమిటి సభ్యులుగా మాలి ప్రభాకర్,అప్పనపురి నర్సయ్య,నలివెల రవి,పరిమళ గోవర్ధన్ రాజు,తాటికాయల రత్నం,గణేపాక ఓదెలు,సింగారపు దాసు,ఎండీ అక్బరుద్దీన్.నల్లెల రాజేందర్,రాయినేని ఐలయ్య,బాపు రామస్వామి,కందగట్ల రఘుపతి,కె.స్వప్న,పోలేపాక రవీందర్ దాశారపు అనిల్,వెలుగు మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కై పోరాటం చేస్తామని చారిత్రక నగరమైన ఓరుగల్లు పాలకుల నిర్లక్ష్యనికి గురై అభివృద్ధి నోచుకోలేదని అయన అన్నారు.వరంగల్ నగరంలో నోటిఫైడ్ మురికివాడలు నాన్ నోటిఫైడ్ మురికివాడల సంఖ్య నగరంలో పెరుగుతుంది,దళిత,మైనార్టీ కాలనీలు సామాజిక వివక్షత కు లోనవ్వుతూ అభివృద్ధి కి నోచుకోవడం లేదు.నగరంలో గుడిసెవాసుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని కరెంట్,మంచినీరు,అంతర్గత రోడ్స్ డ్రైన్స్ లేక గుడిసెవాసులు అవస్థలు పడుతున్నారని పట్టాలు రాక ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ పథకనికి అనర్హులుగా మారారని నగరంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం మూలంగా అనేక కాలనీలు ముంపుకు గురవుతున్నాయని పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని అండర్ డ్రైనేజి ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ప్రభుత్వలకు లేదని నగరంలో నిరుద్యోగుల సంఖ్య రోజూరోజు పెరుగుతున్న యువతకు ఉపాధి లేక పేడమార్గం పడుతున్నారని మత్తుకు బానిసవుతున్నారని ఉపాధి పెంచే మార్గాన్ని ప్రభుత్వం వదిలేసిందన్నారు.కార్మికవర్గం నిజావేతనాలు రోజు రోజుకు పడిపోతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీస్తుకొస్తున్న 4 లేబర్ కొడ్స్ మూలంగా ఆధునిక బానిసలుగా కార్మిక వర్గం మారాబోతుందని ఇప్పటికే 8గంటలు పనిని తొలగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభ్యుత్వాలు జీలో 282 జరిచేసింది దీనితో కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోబోతున్నారని నగర టూరిజం,కాకతీయుల కాలం నాటి కట్టడాలు శిద్ధిలవ్యవస్థలో ఉన్నాయని నగరంలో అగర్తల్ చెరువు అన్యాక్రాంతం అవుతుందన్నారు.స్మాట్ సిటీ పేరుకే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడా! అన్నా సందంగా ఉందని వరంగల్ నగరంలో ప్రభుత్వం భూములు ప్రవేటు వ్యక్తుల చేతుల్లోకి చేరుతున్నా పేదలకు ఇంటి జాగా దక్కడం లేదన్నారు.ప్రభుత్వం పథకాలు ప్రచారానీకె ఉపయోగపడుతున్నాయి తప్ప పేదలకు కాదనీ మహిళలు సామాజికంగా ఆర్థికంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని మైక్రో ఫైనాన్స్ బారినపడుతున్నారని నగరంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయని.దీనితో ప్రజలు ఆదాయలు తగ్గి అప్పుల బారినపడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోవు రోజులో ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కరానికి జరిగే పోరాటాలకు ప్రజలు సహకరించాలని సాగర్ పిలుపు నిచ్చారు.తనపై నమ్మకంతో నగర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.






## గంజాయి డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి:


మల్లం మహేష్ - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ) చండూర్:అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై, ప్రోత్సహిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి:-పుల్లెంల శ్రీకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ , లోన్ యాప్ లను అరికట్టాలని నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర చండూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన స్వాగత సభలో ఆయన మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రోజురోజుకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ల ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకొని అనేక కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. యువత ఎక్కువగా వీటికి బానిసలుగా మారుతున్నారు. కావున ప్రభుత్వాలు వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి డ్రగ్స్ మనిషిని విచక్షతను కోల్పోయే విధంగా చేస్తుంది. ఆ మైకంలో అనేక నేరాలు చేస్తున్నారు. యువత చెడు దారి పట్టకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పెంపొందించాలన్నారు. ఆటలకు అధిక నిధులు కేటాయించాలన్నారు ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ మాఫియా నిర్మూలించాలి,నకరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర నాలుగవ రోజు గట్టుప్పల్ మండలానికి చేరుకుందన్నారు.అనంతరంజిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తీసుకునే వారిని, రవాణా చేసే వారిని గతంలో పోలీస్ శాఖ వారు కొంతమందిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడము మరియు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్న వారిపై కూడా చర్యలు ఉండాలని తమ పిల్లలు ఏం చేస్తున్నారు అనేటటువంటి పర్యవేక్షణ కూడా ప్రతి తల్లిదండ్రులకు ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఎలాంటి బెట్టింగ్లకు వెళ్లకుండా తన జీవితాలను కాపాడుకొని మంచి మార్గంలో నడవాలని కోరారు.ఈ సైకిల్ యాత్ర సభ్యులు వడ్డగాని మహేష్ , గుండాల నరేష్, రాజేష్, చంద్రశేఖర్, పగిళ్ల సాయి తేజ, రాజేష్, గోపి ,మండల ఉపాధ్యక్షులు రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ.

పార్టీ వీడి బిజెపిలోకి చేరిన గాగిల్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్.మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:27:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్ మరియు వడ్డెర సంఘం మద్దూరు మండల అధ్యక్షుడు కోడిదల రాజు, బిజేపి పై అభిమానం తో బిజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ మరియు మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారికి పార్టీ కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమయంలో మద్దూరు మండలంలో బిజెపి జెండా ఎగురవేయాలని, పార్టీలకు అతీతంగా ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అదేవిధంగా మేక గోపాల్ మాట్లాడుతూ,గత పదేండ్ల బి.ఆర్.ఎస్ పార్టీ పాలనలో కొందరు మండల నాయకుల మోసపూరిత మాటలను గుడ్డిగా నమ్మి ఆ మాటలతో ప్రజలకు అన్యాయం చేయలేనని, కచ్చితంగా ప్రజలకు న్యాయం జరగాలంటే భారతీయ జనతా పార్టీయే సరైనదనే ఉద్దేశ్యం తో స్వచ్ఛందంగా నేను బీజేపీ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మద్దూరు మండల నాయకులు, కార్యకర్తలు, బీజేపీ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.







## తల్లిదండ్రులరుణం తీర్చుకోలేనిది

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ప్రజా గొంతుక న్యూస్,(జులై 27)సూర్యాపేట:తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం ఎక్స్ రోడ్డు వద్ద మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తల్లిదండ్రులు బూర లక్ష్మయ్య గౌడ్, బూర రాజమ్మ ల జ్ఞాపకార్థం వారి విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. తన తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి, తనను చదివించారని, వారి జ్ఞాపకార్థం వారి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. సమాజానికి సేవ చేయడం ద్వారా వారి ఆశయాలను నెరవేర్చాలని ఆయన అన్నారు. సమాజంలో తమ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆకాంక్షిస్తారని, వారి కోరిక తీరే విధంగా పిల్లలు కష్టపడి చదివి జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా వారు ఉత్తమ పౌరులుగా ఉండాలని ఆకాంక్షించేవారని ఆ దిశగా కృషిచేసి డాక్టర్ గా రాజకీయ నాయకునిగా సమాజానికి సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ అధికార ప్రతినిధి బూర మల్సూరు గౌడ్, బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య, తుక్కాని మన్మధ రెడ్డి,చల్లమల్ల నరసింహ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం: రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 27 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో సేవాభారతి ఎల్సిహెచ్ గ్రీన్ ల్యాండ్స్ డా.ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైద్య శిబిరాలను నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేయాలని ట్రస్ట్ వారిని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## కార్ కేవ్ సర్వీస్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 27 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ కేవ్ సర్వీస్ స్టేషన్ ను ఆదివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, ప్రసాద్, శివ, నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 27 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా నాగార్జున ఎనక్లేవ్ లోని వారి నివాసంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, శ్రేయభిలాషులతో కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి, కేక్ కట్ చేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే గాంధీ



## ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ను సన్మానించిన తిరుపతి జిల్లా చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో ) తిరుపతి జిల్లా చైర్మన్ మరియు శ్రీపతి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీపతి నర్సింహ ఆదివారం తిరుపతి పట్టణంలోని జిల్లా కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారని శ్రీనివాస్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం28 జులై 2025

# కలిసి కదులుదాం..బలంగా పోరాడుదాం..

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య.. సంఘంలో చేరిన 77 మంది షాద్ నగర్ జర్నలిస్టులు.. సమస్యలపై పోరాడుతామని అగ్రనేతల హామీ.. జర్నలిస్ట్ కేపీ పై ప్రశంసల జల్లు.. సీనియర్ జర్నలిస్టులకు సన్మానం.. కొత్త పోరాటం మొదలైంది: రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ జర్నలిస్టు వృత్తి చాలా పవిత్రమైనది - లట్టుపల్లి మోహన్ రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన రంగారెడ్డి జిల్లా బ్యూరో ప్రతినిధులు టిడబ్ల్యుఎఫ్ సభ్యత్వం తీసుకున్న షాద్ నగర్ మెజార్టీ సీనియర్ జర్నలిస్టులు**




కనివిని ఎరుగనీ రీతిలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సీయాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్, టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి, బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు,దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు. పోరాటం మొదలైంది.. రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని, ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కానీ యూనియన్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్య పైన రాష్ట్ర కమిటీ పిలుపుతో పోరాటాలు చేసి ముందడుగు వేయాలని అన్నారు. ప్రత్యక్ష పోరాటానికి తాము సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి చోట మహాసభలు ఏర్పాటు చేస్తున్నామని, మహాసభల తర్వాత పోరాటాలు విస్తృతం చేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేపీ భావజాలానికి ఈ సంఘమే కరెక్ట్.. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ కవిగా, రచయితగా, కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జర్నలిస్టు కేపీ భావజాలానికి టీయూడబ్ల్యూజె సరైన సంఘమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ అన్నారు. కేపీతో తాను కలిసి పనిచేశానని ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ముందుకు సాగామని ఆయన వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో సంఘాన్ని విస్తృతం చేశామని స్పష్టం చేశారు. అక్రిడియేషన్, హెల్త్ కార్డులు, విద్య, ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జర్నలిస్టులు సంఘాలకు పునాదిరాళ్లని, వాళ్లు గట్టిగా ఉంటేనే పోరాటం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇచ్చేలా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే కాదు.. తమ సమస్యలను తాము పరిష్కరించుకోవాలని జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి, గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి ప్రజా గొంతుక.జులై 27(షాద్ నగర్జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభలో సభ్యత్వం తీసుకున్ననంతరం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా యూనియన్లు ఉన్ననాడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పవిత్రమైన ఈ వృత్తిలో కొనసాగే వారు ఈ వృత్తికి మచ్చ తేకుండా మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇది కేవలం ఎంతో ఆసక్తితో చేసే ఉద్యోగం అని దీనివల్ల ఆర్థికంగా ఆశించడం తగదని పేర్కొన్నారు. ఇతర పనులు చేసుకుంటూనే ఈ వృత్తిలో కొనసాగాలని దీనిపైనే ఆధారపడితే కుదరదని తెలిపారు. ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని వృత్తి పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా మసులుకోవలసిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో.. భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు,రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్, దిశ ఆర్కే, విష్ణు, అశోక్, చక్రవర్తి, రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్, వెంకటయ్య, హర్షద్, మూాయిస్, కృష్ణ, సాయి, భైరవుని మహేష్, బూర్గుల రమేష్, రాజమోని రవీందర్ గౌడ్, దర్శనం శంకర్, ఎస్పీ బాలు, చందర్ రాజ్, దర్శనం శంకర్, శ్రీహరి రాజు, జగన్, సందీప్, అశోక్, మల్చలం రాము, ఇక్బాల్, ఆలుగొండ సీనయ్య, ప్రవీణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మాజీద్, చంద్రశేఖర్, అరుణ్ కుమార్, ధర్మపాల్ సింగ్, రాజేందర్, ఖాజా షబ్బీర్, బాలేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 27 (ప్రజాగొంతుక) : జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మియాపూర్ గ్రేస్ అనాథాశ్రమంలో, మాత పితృ సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ జూలై 4వ



ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని అన్నారు. సృష్టిలో తల్లిదండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి,దండ్రి, గురువు, దైవం అని అంటారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి. తల్లి తన సంతానాన్ని నవమాసాలు మోసి, కనీ, పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్ధంగా, సపర్యలతో పెద్దవాళ్ళను చేస్తుంది. తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్ధికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు. తల్లిదండ్రులు నిస్వార్ధపరులు. నేటి యువత స్వార్థ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి, స్వార్ధ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి, అనాధాశ్రమాలపాలు చేస్తున్నారు. ఇది సమాజానికి శుభపరిణామం కాదు. కావున స్వార్ధ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు, కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను,మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి:తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి






ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.వరంగల్ పట్టణంలోని ఉర్సు-కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి “నైతిక నియమాలు-మీడియా చట్టాలు” అనే అంశంపై మాట్లాడుతూ...మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు.ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు.జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం,వర్కింగ్ జర్నలిస్ట్...నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు.భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని,తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ,ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరపున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ జర్నలిజం గతం,వర్తమానం,భవిష్యత్తు-మీడియా,ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు.సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్,బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష,తప్పొప్పులు,దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని,అవసరంలేని సాహిత్య పదజాలం,అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఆత్మీయ సమ్మేళనం

ప్రజాగొంతుక (పాపన్నపేట, జులై 27) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మంజీరా ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా జరిగింది. 2009 -10 లో పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఈ సమ్మేళనానికి తరలి వచ్చారు. పాఠశాలలో చదివిన బాల్యం నాటి తీపి జ్ఞాపకాలను స్నేహితులు గుర్తు చేసుకున్నారు.విద్యా పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి,మోహన్ రాజ్,అంజాగౌడ్,శ్రీధర్ రెడ్డి,పోచయ్య,ఆసిఫ్,మల్లేశం,జ్ఞానోబా,శ్రీనివాస్,సూర్యకళ కు విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు .

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు గార్లపాటి సత్యనారాయణ శైలజ చిన్నకుమారుడు గార్లపాటి సాయి స్నేహిత్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సాయి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్ డే రద్దు

నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: జూలై: 27

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవేన్స్ డే కార్యక్రమానికి జిల్లా ఎస్పి అందుబాటులో ఉండకపోవడం కారణంగా రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలు గమనించగలరని విజ్ఞప్తి..

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వరకాంతం జంగారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం 31.7.2025 న నిర్వహించడం జరుగుతున్న దేవాలయం తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మరియు శ్రీ ఆది మాసం దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డికి ఆహ్వాన పత్రికలు అందజేసిన దేవాలయం కమిటీ వారు అదేవిధంగా చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు జిన్నమొని రామకృష్ణ కానుగు జంగయ్య కాను యాదయ్య గట్టు సుధాకర్ చింతల్ నరసింహ గట్టు మల్లేష్ గట్టు లింగస్వామి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి దోనూరి జంగారెడ్డి కొండ విజయ్ పాక రాము తదితరులు పాల్గొన్నారు



# వినియోగదారుల మన్ననలు పొందాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(జులై 27)సూర్యాపేట: వినియోగదారుల మన్ననలు పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయం ఎదురుగా ఆదివారం నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బంధం విష్ణు నాని ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దామిని ఫ్యాషన్స్ వస్త్ర దుకాణం ణం ను ఆయన ప్రారంభి మాట్లాడారు. వ్యాపారం లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపార అభివృద్ధి లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా స్వయంకృషితో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, దామిని ఫ్యాషన్ నిర్వాహకులు ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బంధం విష్ణు నాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల వాసు,సిరి వెళ్ల శబరీ నాథ్, తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ పట్టణంలో సరస్వతి శిశు మందిర్ లో 1999-2000 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గుడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని చేసుకున్నారు.విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలను స్నేహబంధాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రామాచారి మాట్లాడుతూ... సరస్వతి శిశు మందిర్ పాఠశాలను పునః ప్రారంభం చేసేందుకు పూర్వ విద్యార్థులందరూ తమంతగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# నవయుగ కవి గుర్రం జాషువా గాత్రం సూత్రాలు..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్తెరిగిన గాయాల మకిలి గోసమెరిగిన గమ్మత్తయిన గాత్రాలు దాపురించే దాష్టికాల దరిద్రం ఎతడుతూనే తలపడుతూనే నిత్యం నేటికీ నవయుగ కవిగా నడుస్తున్న నలు వీధుల్లో నాట్యం చేస్తున్న నీ రాతలు నడుపుతూనే నడుస్తూనే గబ్బిలంతో గూడు లేని వ్యదలనుఉరవతల జీవితాల చిత్రాలను కాపరికి చేరవేసిన కథ పెద్దదేకవి పదాలకు చేరని తీరు ముల్లోకములను ఏలే దేవుళ్లకు మౌనపు మనుషుల జాడలను మీ మాంసాలకు తావులేని రీతిన నేటితరం రాతలకు తోవలను తవ్విన రాతి గుహల గమ్మత్తులను చరిత్రకు సచ్చరిత్రకు సాటింపు చదివిన వినిపించిన పద్యాలు ముడులు ముడుపులు లేని భావాలు వివరించడం వినూత్నమే వినోదాలకు విను విందు చేసే సమాజపు చెక్కిళ్లకు నిత్య యవ్వనంగా నానుతూనే నవయుగానికి నాంది సాహిత్యపు సహచరానికి కేంద్రం సంధించిన అకాడమీ అవార్డు పదాల పరిమళాలకు పద్మశ్రీ చేరిన పరిస్థితుల ప్రవచనాలు పాఠ్యాంశమే వయస్సుల జాడలకు వర్ధంతి నింపిన విలువైన వాక్యాల వరవడిని అనునిత్యం వరించే వర్ణన శిఖరమే జాషువా నుండి జాలువారే నా కలం జాతిని మేల్కొల్పే జనమును కలిపే పద్యాల పరిచయం పరమార్ధం!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ




# కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

-దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్: కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి డిసిఎం ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య, తీగుళ్ల నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంటప్రతినిధి/రాజుయాదవ్

జమ్మికుంటప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) సహకారంతో మహిళా కూలీలకు క్వాలిటీ రెయిన్ కోట్ల పంపిణీ..వరుసగా కురుస్తున్న వర్షాలలో సైతం మహిళా కూలీలు తడుసుకుంటూ నాట్లు వేయడానికి వెళుతున్న వారిని చూసి యువ బి ఆర్ ఎస్ నాయకులు సామాజిక కార్యకర్త, ఫెరోస్ జమ్మికుంట లోని దుర్గ కాలంలోని నివాసముతో కూలీనాలీ చేసి జీవనం గడుపుతున్న నిరుపేద మహిళా కూలీలను వర్షంలో వరి నాట్లు వేయడానికి వెళ్లి తడిసి వస్తున్న సందర్భాన్ని చూసి చలించిపోయిన తను జమ్మికుంట ప్రెస్ క్లబ్ (డబ్ల్యూ జె ఐ) అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) దృష్టికి తీసుక పోగ వెంటనే స్పందించి సుమారు 5000 రూపాయల విలువ గల 40 మంది మహిళ కూలీలకు క్వాలిటీ రెయిన్ కోట్లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ టిఆర్ఎస్ యువ నాయకుడు సామాజిక కార్యకర్త ఫెరోజ్ ను అభినందించారు. ఇలాంటి నిరుపేద బిడ్డలకు మరిన్ని సేవలు అందించి వారికి ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు.విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా సేవాభావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు సేవలందించాలని కోరారు.అనంతరం మహిళా కూలీలు ఆనందోత్సవంలో మునిగి ప్రభు, ఫెరోజ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వదించారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం28 జులై 2025




## జీతాలు ఇవ్వండి సారూ...

నల్లగొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్ :జులై:27 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ(%చీఖఅఎఱ%లోని మూడు నెలల నుంచి మున్సిపాలిటీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. గత మూడు నెలల నుంచి నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేసే మున్సిపాలిటీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో తాము ఏ విధంగా జీవించాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నడుం వంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు పనులు చేస్తున్నామని, ప్రభుత్వానికి తమ జీతాల గురించి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే దిక్కులేకుండా పోయాడన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాము ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమకు పెండింగ్ ఉన్న 3 నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని మున్సిపాలిటీ సిబ్బంది కోరుతున్నారు.

## ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోండి

డిప్యూటీ సీఎం పిఏ కృష్ణసాగరపు రాజేష్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఈనెల 31న ఖమ్మం నగరంలో జరిగే ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క పిఏ కృష్ణసాగరపు రాజేష్ మధిర నియోజకవర్గం విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచనల మేరకు దళిత విద్యార్థులు గురుకుల లో చదువుకునేలా ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించి దళిత విద్యార్థులకు గురుకులంలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని తెలియజేశారు. ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్లు దళిత విద్యార్థులకు కురుకుల్లో చదువుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సోషల్ వెల్ఫేర్ జోనల్ ఆఫీసర్ స్వరూప రాణిని సంప్రదించాలని తెలియజేశారు.



## విద్యుత్ షాక్ తో

# మగ లాగ మృతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూలై 27: మెదక్ జిల్లా. శివంపేట మండలం, సీతారాం గ్రామపంచాయతీ తండాలో విద్యుత్ షాక్ తగిలి మొగ లాగ మృతి చెందింది. మండలంలోని భీమ్లా తాండకు చెందిన కేతవత్ రమేష్ కు చెందిన మొగ లాగ శనివారం సాయంత్రం విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద మేత మేసేందుకు వెళ్లింది. విద్యుత్ షాక్ తగిలి మొగ లాగ మృతి చెందింది. మొగ లాగ విలువ సుమారు 25,000 ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏఈ రమేష్ కు ఫిర్యాదు చేశారు.



## పోచమ్మ గుడి ప్రాంగణప్రారంభోత్సవానికి

# విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 27 జులై 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం, పాత ముగ్గంపురం గ్రామంలో పోచమ్మ గుడి ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు కూతురు ఎమ్మెల్సీ కవిత హాజరైనారు . బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు , ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ( వేములపల్లి రాజు ఆధ్వర్యంలో ) నిర్మించిన, పోచమ్మ గుడి ప్రాంగణ ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసి, అమ్మవారికి బోనాలు సమర్పించారు.




## ఆలయ శంకుస్థాపనకు ఆహ్వానపత్రిక అందజేత

ప్రజా గొంతుక//హత్నూర జులై27// ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా వివిధ పార్టీల నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు నిర్వాహకులు వాగుల గడ్డ శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశం గుప్త,కొన్యాల వెంకటేశం,శ్రీకాంత్, కోన్యాల సతీష్, కోటంల వెంకటేష్ లు తెలిపారు. హత్నూర మండల కా సా ల గ్రామ శివారులోని రాయగడ్ చింతల్ వీర హనుమాన్ దేవాలయం దగ్గర ఈ నెల 30వ తేది నాడు అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం జరిగే శంకు స్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లకు ఆహ్వాన పత్రిక అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు పాల్గొన్నారు



## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు :

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (జులై 27)సూర్యాపేట : పచ్చని చెట్లే ప్రగతికి మెట్లని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో శ్రీ సత్య సాయి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేమతరవు మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మార్కెట్ సెక్రటరీ ముక్రంతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. కోట్ల రూపాయలతో ప్రభుత్వాలు మొక్కలు నాటుతున్న వాటిని పరిరక్షించడం అధికారులు, ప్రజలందరి బాధ్యత అన్నారు. మానవునికి కావలసిన ఆక్సిజన్ తో పాటు, ఆరోగ్యాలను కూడా మొక్కల ద్వారా అందింపబడుతుందని, అదేవిధంగా ఆ ప్రాంతం కూడా అన్ని విధాల బావుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు వంకాయల సుబ్బారావు, జిల్లా యూత్ కోఆర్డినేటర్ శర్విరాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు మల్లేష్, వాసు, సాయినేత, మార్కెట్ కమిటీ సభ్యులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.





## ఆపదలో అండగా నిలిచిన

# శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన మేకల రమేష్ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి రమేష్ ను మరియు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి నేను ఉన్నానని భరోసా కల్పించి మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాని 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ .కూలి పని చేసుకుంటూ రేకాడితే గాని డొక్కాడని రమేష్ కు ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ కి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . అతని వెంట కూరామ్ రాములు, పిట్టల కేశవులు ,పట్నం శెట్టి సిద్ధిరాజా కూరామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లా నే ఆదర్శం....

### అన్నదానం నిర్వహించిన ఇమ్మడి జితేందర్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిసేవస్ఫూర్తితోహైదరాబాదులోనీ ,షేక్పేట్ లో జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో భాగంగా తెలంగాణ అన్ని జిల్లాల నుంచి విచ్చేస్తున్న బాక్సర్లకు ,అభిమాని ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం చేసి తన సేవా దృక్పదని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవా కార్యక్రమాలే తనకు స్ఫూర్తి అని, రానున్న రోజుల్లో ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలియజేశారు.



# అభిమానుల గుండెల్లో నేటికీ వైయస్సార్.....

ప్రజాగొంతుకప్రతినిధిబచ్చన్నపేటమండలంజనగామజిల్లా,బచ్చన్నపేటతెలంగాణలోని వైయస్సార్ టిపి పార్టీ పెట్టి వైఎస్ఆర్ అభిమానులను ఇబ్బందులకు గురిచేసిన వైఎస్ షర్మిలమ్మ ఇప్పటికైనా వైయస్ఆర్ అభిమానులను గుర్తించాలి వైయస్సార్ టిపి నాయకులు ముద్దు ప్రవీణ్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ,ఆనాడు కాంగ్రెస్ కు సపోర్ట్ చేయమని షర్మిల చెప్పారు వైయస్సార్ ను ప్రేమించే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోరావడానికి మా వంతు కృషి చేశామని, అప్పటి నుంచి వైఎస్ఆర్ అభిమానులను కాంగ్రెస్ పార్టీ ఒక్క పదవి కూడా ఇవ్వలేదని వారిని ఒక జెండా కూలిగా చూస్తుంది షర్మిలమ్మ గుర్తించి కాంగ్రెస్ పార్టీలో వారికి స్థానిక ఎలక్షన్లో అవకాశాలు కల్పించాలని వైయస్సార్ మరియు జగన్ అభిమానిగా కోరుతున్నానుఅనిఅన్నారు,అనేకుట్రలుతెరలేపుతున్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రజలకు తగిన బుద్ధి చెబుతారని,జగన్మోహన్ రెడ్డిని ఏ విధంగా అరెస్టు చేయాలి ఏ విధంగా ఇబ్బంది పెట్టాలని చూడడమే తప్ప ప్రజా పరిపాలన గాలికి వదిలేసారని అన్నారు, ఎన్ని అటాంకులు ఎదురైనా కార్యకర్తలను కాపాడుకుంటూ 2029 లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతాడుఅని అన్నారు,జగన్మోహన్ రెడ్డికి పోరాటాలు కొత్త గాదు జైలు కొత్త కాదు అవమానాలు కొత్త కాదు వెన్నుపోటు రాజకీయాలకు చూడనివి కావు అలాంటివి చేసిన తట్టుకునే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని గర్వంగా ఉంది జగన్మోహన్ రెడ్డి అభిమానులకు మాత్రమే సొంతం రెండు రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా నాయకుడు కలిసి తెలంగాణలోని పరిస్థితులను జగన్ కు వివరిస్తామని ఉన్నారు.

